జగన్ నాలుగేళ్ల పాలనకు జేజేలు

- సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం
- పార్టీ నాయకులు, కార్యకర్తల సంబరాలు

రాజమహేంద్రవరం రూరల్: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పడి, సీఎంగా జగన్ బాధ్యతలు చేపట్టి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా రాజమహేంద్రవరం సిటీ, రూరల్ నియోజకవర్గాల్లో మంగళవారం నాలుగేళ్ల పండగ ఘనంగా నిర్వహించారు. స్థానిక వీఎల్ పురం మార్గాని ఎస్టేట్స్ ప్రాంగణంలోని ఎంపీ కార్యాలయంలో నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి నేతృత్వంలో సంబరాలు జరిపారు. భారీ కేక్‌ను కట్ చేశారు. సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. థ్యాంక్యూ సీఎం సార్, థ్యాంక్యూ జగనన్న అని నినాదాలు చేస్తూ పార్టీ నాయకులు, కార్యకర్తలు సందడి చేశారు. విజయోత్సవ సభలో అడపా శ్రీహరి మాట్లాడుతూ ఎంపీ మార్గాని భరత్ రామ్ ఆదేశాలు, సూచనల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఇది పార్టీ కార్యక్రమం కాదని, వైఎస్సార్ సీపీ పండగన్నారు. రాజకీయాలలో 40 ఏళ్ల సీనియర్, 14 ఏళ్లుగా సీఎంగా పనిచేశానని చెప్పుకునే టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు కూడా వైఎస్సార్ సీపీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, జగనన్నను స్ఫూర్తిగా తీసుకోవడం హర్షణీయమన్నారు. రాజమహేంద్రవరంలో జరిగిన టీడీపీ మహానాడులో చంద్రబాబు మినీ మేనిఫెస్టో పేరుతో విడుదల చేసిన సంక్షేమ పథకాలన్నీ తమ పార్టీవేనని అన్నారు. కులమతాలు, పార్టీలకు అతీతంగా ప్రజలకు నిజమైన సంక్షేమం, సుపరిపాలన వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ద్వారా అందుతోందన్నారు. అందుకే ఈ రాష్ట్రానికి శాశ్వత సీఎం మీరే జగనన్నా అంటూ అన్ని వర్గాల ప్రజలూ నిండు మనసుతో ఆశీర్వదిస్తున్నారన్నారు. చంద్రబాబు ఒక మోసగాడని, పవన్ కల్యాణ్ ఒక వేషధారని.. వారెన్ని కుట్రలు, కుయుక్తులు పన్నినా వర్కవుట్ కాదన్నారు. సమావేశంలో మార్గాని సురేష్, నక్కా నగేష్, పిల్లి నిర్మల, మార్తి లక్ష్మి, లక్ష్మణరావు, మజ్జి అప్పారావు, పీతా రామకృష్ణ, బర్రే కొండబాబు, ఎన్వీ శ్రీనివాస్, టీకే విశ్వేశ్వరరెడ్డి, అరిగెల బాబు, రామ్ సాయి దీప్, కాటం రజనీకాంత్, మానే దొరబాబు, నెక్కల బాబూరావు, పెంకే సురేష్, బిల్డర్ చిన్నా, గూడాల ఆదిలక్ష్మి, ఉల్లూరి రాజా తదితరులు పాల్గొన్నారు.


సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి


కడియపులంకలో మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్


క్షీరాభిషేకం చేస్తున్న మజ్జి నూకరత్నం తదితరులు


గోవాలో శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఎంఎస్ఆర్ సభ్యులు

మహిళలకు చీరల పంపిణీ

కడియం: ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని వైఎస్సార్ సీపీ రూరల్ కోఆర్డినేటర్, ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్ అన్నారు. సీఎంగా జగన్ పదవీ బాధ్యతలు చేపట్టి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా చీరలు పంపిణీ చేశారు. కడియపులంక ఎస్సీ కాలనీలోని కమ్యూనిటీ హాలు వద్ద మంగళవారం రాత్రి ఈ కార్యక్రమం జరిగింది. చందన నాగేశ్వర్ మాట్లాడుతూ పేదరికమే ప్రామాణికంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు, జేగురుపాడు సర్పంచ్ యాదల సతీష్‌చంద్ర స్టాలిన్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ దొంతంశెట్టి వీరభద్రయ్య, పార్టీ నాయకులు తాడాల విష్ణుచక్రవర్తి, బోడపాటి సత్యనారాయణ, కొత్తపల్లి శివాజీ, తిరుమలశెట్టి శ్రీను, ఊటుకూరి శైలజ, గాద రామకృష్ణ, చీకట్ల మాచరయ్య, ఆలమూరి శ్రీను, ఆరేటి వెంకట్రావు, జగదీష్, దాసరి శ్రీను, వాసు పాల్గొన్నారు. అంతకు ముందు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు.

సంక్షేమ ప్రదాత జగన్

రాజమహేంద్రవరం సిటీ: మహిళా సంక్షేమానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు దేశంలోని మరే రాష్ట్రంలో అమలు జరగలేదని 30వ డివిజన్ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి, మాజీ కార్పొరేటర్ మజ్జి నూకరత్నం కొనియాడారు. జగన్ మోహన్‌రెడ్డి సీఎంగా పాలన చేపట్టి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా అన్నపూర్ణమ్మపేటలో మహిళలు ఆయన చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నూకరత్నం మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో నగర బీసీ సెల్ చైర్మన్ మజ్జి అప్పారావు, ఫాతిమా బేగం, జైనమ్మ, మస్తానీ, జుబేదార్ బేగం, మేరీ, కుమారి పాల్గొన్నారు.

గోవాలో..

జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా ప్రమాణ స్వీకారం చేసి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా ఎంఎస్ఆర్ ఫాలోవర్స్ గోవా సముద్రంలో అడ్వెంచర్ బోట్‌లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. జగన్‌మోహన్‌రెడ్డి, రుడా చైర్ పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డి చిత్రపటంతో సందడి చేశారు. కార్యక్రమంలో బీసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శరత్ కుమార్, వైఎస్సార్ సీపీ నాయకులు ధర్మవరపు రమణ, కాటం సంజయ్‌కాంత్, శేఖర్ రావు, వెంకట్ ప్రసాద్ పాల్గొన్నారు.

ఎస్పీ సుధీర్‌కుమార్ రెడ్డికి అభినందనలు


ఎస్పీ సుధీర్‌కుమార్ రెడ్డిని అభినందిస్తున్న గిరజాల బాబు, స్టాలిన్

కడియం: లోన్‌యాప్, గేమ్‌యాప్‌లతో మోసాలు చేస్తున్న అక్రమార్కుల ఆటలు కట్టించడంలో ఎస్పీ సీహెచ్ సుధీర్‌కుమార్‌రెడ్డి చేస్తున్న కృషిని బాధ్యత సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గిరజాల వీర్రాజు (బాబు), జేగురుపాడు సర్పంచ్ యాదల సతీష్‌చంద్ర స్టాలిన్ అభినందించారు. ఈ మేరకు మంగళవారం ఎస్పీ కార్యాలయంలో ఆయన్ను కలిసి మొక్క అందజేశారు. అలాగే శాలువాతో సత్కరించారు. బాధ్యత సేవాసంస్థ ఆధ్వర్యంలో లోన్‌యాప్‌లపై సదస్సులు నిర్వహించి, అవగాహన కల్పిస్తున్నామని ఎస్పీకి వివరించారు. కార్యక్రమంలో బాధ్యత సేవా సంస్థ సలహాదారు చిలుకూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పేదలకు నిత్యావసరాల పంపిణీ

కడియం: మండలంలోని దుళ్లలో మంగళవారం వాసవీ డైమండ్ క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. క్లబ్ గవర్నర్ పర్యటనలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో వేద పండితులకు సత్కారం, పేదలకు కిరాణా, దుప్పట్లు, చీరలు, పిల్లలకు పుస్తకాల పంపిణీ చేశారు. మొక్కలు నాటడం తదితర సేవా కార్యక్రమాలను క్లబ్ సభ్యులు చేపట్టారు. కార్యక్రమంలో క్లబ్ గవర్నర్ మండవల్లి మురళీకృష్ణ, ప్రతినిధులు కొమ్మూరి వెంకటసుబ్బారావు, వెంకటరమణకుమార్ గుప్తా, ఎండూరి సీతామహాలక్ష్మి, దుళ్ల క్లబ్ అధ్యక్షుడు యలమర్తి నాగేశ్వరరావు, సభ్యులు తమ్మన వెంకటరమణ, తమ్మన వీరరాఘవ పాల్గొన్నారు.

క్లుప్తంగా

క్రీడలతో ఒత్తిడి నుంచి ఉపశమనం


కోచ్‌లకు క్రీడాపరికరాలు అందజేస్తున్న శ్రీనివాస్

రాజమహేంద్రవరం రూరల్: మానసిక ఒత్తిడిని అధిగమించడానికి, చదువుల్లో చురుగ్గా వ్యవహరించడానికి క్రీడలు చక్కటి అవకాశం అని జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి సీహెచ్ శ్రీనివాస్ అన్నారు. స్థానిక వైటీసీ ప్రాంగణంలో మంగళవారం శాప్ సరఫరా చేసిన క్రీడా పరికరాలను కోచ్‌లకు అందజేశారు. ఆయన మాట్లాడుతూ వేసవి శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా చీఫ్ కోచ్ డీఎంఎం శేషగిరి మాట్లాడుతూ జిల్లాలో 65 వేసవి శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. వాటిలో 49 యూనిట్లకు సంబంధించి ఆయా విభాగాలకు అవసరమైన క్రీడా పరికరాలు సరఫరా చేశామన్నారు. కార్యక్రమంలో డివిజనల్ పీఆర్‌వో ఎంఎల్ ఆచార్యులు, యోగా కోచ్ బీవీజీ నాగేంద్రన్, బాస్కెట్ బాల్ కోచ్ ఎస్.మోహన్ దాస్ పాల్గొన్నారు.

సర్టిఫికెట్ల పరిశీలన

రాజమహేంద్రవరం రూరల్: బొమ్మూరులోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో జరుగుతున్న పాలిసెట్ కౌన్సెలింగ్‌లో సర్టిఫికెట్ల పరిశీలనకు 126 మంది విద్యార్థులు హాజరయ్యారని ప్రిన్సిపాల్, పాలిసెట్ కన్వీనర్ వి.నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం 28,001 నుంచి 43,000 ర్యాంకు వరకు గల విద్యార్థులు సర్టిఫికెట్ల పరిశీలనకు హాజరుకావాలన్నారు.

2న చదరంగం పోటీలు

ప్రకాశం నగర్: జిల్లా చదరంగం సంఘం ఆధ్వర్యంలో జూన్ 2న స్థానిక వైఎంఏ హాలులో అండర్ -19, - 9 బాల బాలికల విభాగంలో చదరంగం పోటీలు నిర్వహిస్తున్నట్లు సంఘం కార్యదర్శి జీవీ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనేవారు అండర్= 19 విభాగానికి 1 -1 - 2004, అండర్- 9 విభాగానికి 1 -1 - 2016 తర్వాత పుట్టిన వారు అర్హులన్నారు.

బదిలీల్లో సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

కంబాలచెరువు: జిల్లాస్థాయి బదిలీలలో రెగ్యులర్ వైద్య సిబ్బంది పలు సమస్యలు ఎదుర్కొంటున్నారని, వాటిని పరిష్కరించాలని జిల్లా వైద్య సేవల సమన్వయ అధికారి డాక్టర్ సనత్ కుమారిని ఏపీ ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ ఎంప్లాయీస్, ప్రొఫెషనల్ అసోసియేషన్ నాయకులు మంగళవారం కోరారు. ఈ సందర్భంగా అసోయేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.రవి కుమార్ మాట్లాడుతూ జోనల్ స్థాయి బదిలీల విషయంలో కమిషనర్‌కు ఫార్వర్డ్ చేసే విషయంలో గతంలో కొన్ని అవకతవకలు జరిగాయని, వాటిని సరిచేయాలన్నారు. కొన్ని ఆసుపత్రులలో సిబ్బంది బిల్లులు, సర్వీస్ విషయాలపై ఆలస్యం జరగకుండా తమ కార్యాలయానికి చేరేటట్లు ఆదేశాలు ఇవ్వాలన్నారు. కొన్నేళ్లుగా సిబ్బందికి యూనిఫాం ఇవ్వడం లేదన్నారు. జీపీఎఫ్ మిస్సింగ్ క్రెడిట్ సంబంధించి రాజమహేంద్రవరంలో పనిచేస్తున్న సిబ్బంది సమస్యను పరిష్కరించాలన్నారు. సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.ఆశీర్వాదం, ఎ.రవి కుమార్, ఎన్.సత్యనారాయణ పాల్గొన్నారు.

దాడి ఘటనపై కేసు

సీతానగరం: ఇనుగంటివారిపేటకు చెందిన తవిటికి శేఖర్‌పై దాడి చేసిన గుంటి చంటిపై కేసు నమోదు చేశామని హెడ్ కానిస్టేబుల్ బి.లక్ష్మణరావు మంగళవారం తెలిపారు. ఈనెల 28న శేఖర్ తన స్నేహితులతో కలిసి దొమ్మేరులో పెళ్లికి వెళ్లి తిరిగి వస్తుండగా ఈ సంఘటన జరిగిందన్నారు. ఇనుగంటివారిపేట అంబేడ్కర్ విగ్రహం వద్ద మద్యం తాగి గుంటి చంటి దాడి చేశాడన్నారు. బాధితుడు రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యసేవలు పొందుతున్నాడని, ఆసుపత్రి సమాచారం మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు.

పార్కులను వినియోగంలోకి తీసుకురావాలి


పార్కులను పరిశీలిస్తున్న కమిషనర్ దినేష్ కుమార్

రాజమహేంద్రవరం సిటీ: నగరంలోని పార్కులను, లేఅవుట్లలోని ఖాళీ స్థలాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సాంకేతిక విభాగం అధికారులను కమిషనర్ కె.దినేష్ కుమార్ ఆదేశించారు. ఆయన మంగళవారం నగరంలోని అన్ని పార్కులను, లేఅవుట్లలోని ఖాళీస్థలాలను పరిశీలించారు. పద్మావతీ నగర్ పార్కులో నిర్మించదలచిన స్విమ్మింగ్ పూల్, ఫుడ్ కోర్టు గ్రీనరీ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. స్విమ్మింగ్ పూల్ చుట్టూ సిట్టింగ్ ఏరియాను అభివృద్ధి చేయాలన్నారు. దశల వారీగా పార్కుల అభివృద్ధి చేపడతామన్నారు. ముందుగా తెలుకులవారి చెరువు, ఏబీ నాగేశ్వరరావు పార్కు, ఏకేసీ కాలేజ్ పార్కు, గాంధీ పార్కుల్లో ప్రణాళికాబద్ధంగా పచ్చదనంతో పాటు అన్నిరకాల పరికరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆయన వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ జి.పాండురంగారావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు శేషగిరిరావు, కనకారావు, గిరిధర్ పాల్గొన్నారు.

సీఎం జగన్ పాలన దేశానికే ఆదర్శం

- రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి కృషి
- వైఎస్సార్ సీపీ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్

రాజమహేంద్రవరం రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తనపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్నారని ఏపీ గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్, వైఎస్సార్ సీపీ రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ అన్నారు. వైఎస్సార్ సీపీ రూరల్ నియోజకవర్గ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ పాదయాత్రలో వచ్చిన సమస్యలన్నీ విని మేనిఫెస్టోలో పెట్టారన్నారు. పరిపాలనను గ్రామస్థాయిలోకి తీసుకెళ్లడం, రైతులకు అవసరమైన పథకాలను పొలం గట్టు వరకు తీసుకువెళ్లిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. అన్ని వర్గాల వారికీ న్యాయం చేస్తూ ఇచ్చిన మేనిఫెస్టోను దాదాపు నూరుశాతం అమలు చేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని కొనియాడారు.

జన్మభూమి కమిటీల పేరుతో దోపిడీ

చందన నాగేశ్వర్ మాట్లాడుతూ చంద్రబాబు తన హయాంలో మేనిఫెస్టోను అమలు చేయలేక, దాన్ని కనపడకుండా చేశారని ఎద్దేవా చేశారు. జన్మభూమి కమిటీల పేరుతో రాష్ట్రాన్ని, ప్రజలను టీడీపీ ప్రభుత్వం దోచుకుందని విమర్శించారు. సీఎం జగన్ నాలుగేళ్ల పాలన స్వర్ణయుగం లాంటిదని, దేశానికే మన రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందన్నారు. సీఎం జగన్ సంక్షేమ పాలనలో ప్రజలు అందరూ సంతోషంగా ఉన్నారని, చంద్రబాబు ఉచిత హామీలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. 2024లో ఎన్నికలలో చంద్రబాబుకు ప్రజలు మళ్లీ తగిన బుద్ధి చెబుతారన్నారు. కార్యక్రమంలో పార్టీ కడియం మండలం అధ్యక్షుడు యాదల సతీష్ చంద్ర స్టాలిన్, రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు, ఖాదీ బోర్డ్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ పిల్లి నిర్మల, జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు ముద్దాల అను, జిల్లా దివ్యాంగుల సెల్ అధ్యక్షుడు ముత్యాల పోసి కుమార్, ఆర్యాపురం బ్యాంక్ డైరెక్టర్ బిల్డర్ చిన్నా, రాయుడు గణేష్, మండల సచివాలయ కన్వీనర్లు తాడాల విష్ణుచక్రవర్తి, తాటికొండ విష్ణుమూర్తి, రాజమౌళి పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి


సంపత్‌నగరంలో ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

రాజానగరం: గ్రామాల అభివృద్ధికి సీఎం జగన్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని స్థానిక ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా అన్నారు. మండలంలోని సంపత్ నగరంలో మంగళవారం సాయంత్రం నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల యోగ క్షేమాలను తెలుసుకుంటూ, ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా, లేదా అని ఆరా తీశారు. ఆయా కుటుంబాలలో ఎవరెవరికి ఏఏ పథకంలో ఏ మేరకు ప్రయోజనం చేకూరిందో కరపత్రాల ద్వారా వివరించారు. ప్రజలందరూ బాగుండాలి, ప్రతి గ్రామం అభివృద్ధి పథంలో ముందంజ వేయాలనే సంకల్పంతో సీఎం జగన్ ప్రత్యేక విజన్‌తో పనిచేస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో గత నాలుగేళ్లలో ఆ గ్రామంలో రూ.5.5 కోట్లతో అమలు చేసిన వివిధ అభివృద్ధి పథకాలను వివరించారు. ఈ నియోజకవర్గంలో పదేళ్లు ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తి హయాంలో జరిగిన ఈ గ్రామాభివృద్ధిని చూస్తే రూ.17.5 లక్షలు మించలేదన్నారు. తొలుత గ్రామంలో రూ. 15 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలలో 98.4 శాతం వరకు నెరవేర్చిన ప్రభుత్వం తమదేనని సగర్వంగా చెప్పగలమన్నారు. గ్రామంలో నివాస స్థల పట్టాల పంపిణీ ప్రక్రియను త్వరలోనే పూర్తి చేస్తామని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పట్టాలు ఇస్తామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్య ధోరణిని విడనాడాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ పెంటగట్ల రామకృష్ణ, వైఎస్సార్ సీపీ కో కన్వీనర్ గండి నానిబాబు, మాజీ కన్వీనర్ మందారపు వీర్రాజు, మండల సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు కోలపాటి వెంకన్న, నాయకులు లంక అమ్మిరాజు, ఆదినారాయణ, మాచారావు, పి.వెంకటేశ్వర్రావు, కోనే మురళి, ఎం.వెంకన్న, రాయుడు పాల్గొన్నారు.

వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లకు అదనపు నిధులు



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మాధవీలత

రాజమహేంద్రవరం సిటీ: వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌ల పెండింగ్ పనులను తక్షణం పూర్తి చేయాలని, ఒక్కొక్క హెల్త్ క్లినిక్ కోసం రూ.3.30 లక్షలు అదనపు నిధులు మంజూరు చేశామని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత తెలిపారు. ప్రాధాన్యత భవనాల నిర్మాణ పురోగతిపై పంచాయతీరాజ్, డ్వామా, మెడికల్ అధికారులు, సచివాలయ ఇంజినీరింగ్ సహాయకులతో మంగళవారం ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో 338 వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌ల నిర్మాణం చేపట్టామని, ఇప్పటి వరకూ 193 భవనాలు పూర్తయాయన్నారు. 390 రైతు భరోసా భవనాలకు 328 పూర్తయ్యాయని, 68 స్టేజ్ కన్వర్షన్‌లో ఉన్నాయన్నారు. 373 సచివాలయ భవనాలకు 268 పూర్తయి, 105 స్టేజ్ కన్వర్షన్‌లో ఉన్నాయన్నారు.

విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా సత్యనారాయణ

మధురపూడి: విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా వైఎస్సార్ సీపీ నాయకుడు ఇందుగమెల్లి సత్యనారాయణను నియమిస్తూ నియామక పత్రాన్ని వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి మంగళవారం అందజేశారు. కోరుకొండ మండలం మధురపూడి వచ్చిన ఆమె ఈ పత్రాన్ని అందించి, అభినందనలు తెలిపారు. ఆమె మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి కృషి చేసిన నాయకులలో ఇందుగమెల్లి చెప్పుకోదగ్గవారన్నారు. కార్యక్రమంలో మండల కోకన్వీనర్ గణేశుల పోసి, నాయకులు బత్తిన త్రిమూర్తులు, యడ్ల గంగా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

జీవన నైపుణ్యాలు పెంపొందేలా బోధన


గోపాలకృష్ణను సత్కరిస్తున్న డైట్ ప్రిన్సిపాల్ రమణ తదితరులు

రాజమహేంద్రవరం రూరల్: ఛాత్రోపాధ్యాయులందరూ విద్యార్థుల్లో జీవన నైపుణ్యాలు పెంపొందించేలా బోధన చేయాలని గరిమెళ్ల సత్యనారాయణ ఉన్నత విద్యా అధ్యయన సంస్థ విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ డి.గోపాలకృష్ణ సూచించారు. బొమ్మూరులోని జిల్లా విద్యాశిక్షణాసంస్థ(డైట్)లో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్‌డీవీ రమణ అధ్యక్షతన మంగళవారం విద్యాసదస్సు నిర్వహించారు. డాక్టర్ డి.గోపాలకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు పఠన నైపుణ్యాలు నేర్పాలని, అదే విధంగా పద పద్ధతి, అక్షర పద్ధతి ఉపయోగించి బోధన చేయాలన్నారు. ఛాత్రోపాధ్యాయులు అడిగిన సందేహాలను ఆయన నివృత్తి చేశారు. అనంతరం డాక్టర్ గోపాలకృష్ణను ఘనంగా సన్మానించారు. డైట్ వైస్ ప్రిన్సిపాల్ ఎస్ఆర్ సుబ్రహ్మణ్యం, అధ్యాపకులు ఎల్.చూడామణి, శ్రీమతి ఎస్తేరు పాల్గొన్నారు.

పేకాట శిబిరంపై దాడి

మధురపూడి: కోరుకొండ మండలం మధురపూడి విమానాశ్రయం గోడ వెనుక తోటలో జరుగుతున్న పేకాట శిబిరంపై మంగళవారం కోరుకొండ పోలీసులు, ఎస్ఈబీ సిబ్బంది సంయుక్తంగా దాడి చేశారు. ఈ సందర్భంగా ఆరుగురిని అరెస్టు చేశారు. వారి నుంచి రూ.18,200, ఐదు మోటారు సైకిళ్లు, ఐదు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి, కోర్టులో హాజరు పర్చినట్టు ఎస్సై కట్టా శారదా సతీష్ తెలిపారు.

మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి


సిబ్బందిని అభినందిస్తున్న అగ్రిట్రేడ్ అండ్ మార్కెటింగ్ జేడీ సుధాకర్

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): రాజమహేంద్రవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి సిబ్బంది మరింతగా కృషి చేయాలని అగ్రిట్రేడ్ అండ్ మార్కెటింగ్ రీజినల్ జాయింట్ డైరెక్టర్ సుధాకర్ అన్నారు. మంగళవారం రాజమహేంద్రవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఆయన మార్కెట్ ఫీజు 163 శాతంతో జిల్లాలో అగ్రస్థానంలో నిలిచినందుకు సిబ్బందిని సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా అగ్రిట్రేడ్ అండ్ మార్కెటింగ్ ఆఫీసర్ సునీల్, సెలక్షన్ గ్రేడ్ సెక్రటరీ ఆంజనేయులు, మార్కెట్ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.

సాక్షి-సినిమా



శ్యామల :	అన్నిమంచిశకునాలే
సూర్యమినీ :	మెన్‌టూ
సూర్యప్యాలెస్ :	మోసగాళ్లకు మోసగాడు
స్వామి :	బిచ్చగాడు-2
శివజ్యోతి :	మోసగాళ్లకు మోసగాడు
అనుశ్రీ :	విరూపాక్ష
రాజా :	బిచ్చగాడు-2
అశోక :	మళ్లీపెళ్లి
ఊర్వశి :	ఎలియన్స్2042
రంభ :	ది కేరళస్టోరీ
మేనక :	రామబాణం, ఉగ్రం
అప్సర : నామవరం	2018
వీఎస్ మహల్ : ధవళేశ్వరం	2018
మురళీకృష్ణ : కడియం	2018
వెంకటసూర్య :	బిచ్చగాడు-2